# త్వరలో ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు ప్రారంభం

**నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**
**కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి**

**శెనార్తి మీడియా, బోథ్:**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంగా చేపట్టనున్న ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆదిలాబాద్ పట్టణంలోని ఎరోడ్రమ్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, విమానాశ్రయాల అథారిటీ ఆఫ్ ఇండియా ఏఏఐ ఇంజినీర్లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భూసేకరణ ప్రక్రియ, నిర్మాణ స్థల మ్యాపింగ్, ఇతర సాంకేతిక అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అవసరమైన భూమి సరిహద్దులు, అందుబాటులో ఉన్న విస్తీర్ణానికి సంబంధించిన మ్యాపులను పరిశీలించారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు జిల్లా ప్రజల చిరకాల స్వప్నమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తిచేసేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలోని మారుమూల ప్రాంతాలను దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించాలనే ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్ష మేరకు ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా అడ్డంకులను వెంటనే తొలగించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ ప్రాజెక్టుకు పూర్తి సహకారం ఉంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తే ఈ ప్రాంత ప్రజల రవాణా, వ్యాపార అవసరాలు తీరుతాయని చెప్పారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేసేలా త్వరలో కేంద్ర, రాష్ట్ర అధికారులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ విమానాశ్రయం భవిష్యత్తులో ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధికి, పర్యాటక రంగానికి ఊతమిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఎస్ రాజేశ్వర్, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సొంతగూటికి లఖంపూర్ సర్పంచ్ సుజాత గంగాధర్

**కాంగ్రెస్ ప్రలోభాలు సహించబోమన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**శెనార్తి మీడియా, బోథ్**

నెరడిగొండ మండలంలోని లఖంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సెడ్మకి సుజాత గంగాధర్, ఉప సర్పంచ్ రేంగే పూజ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అమాయకమైన బీఆర్ఎస్ సర్పంచులను కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు గురి చేస్తోందని మండిపడ్డారు. దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను గెలిపించుకునే సత్తా చూపాలని, ఇలా ఇతర పార్టీల సర్పంచులను లాక్కోవడం సిగ్గుచేటని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ స్థాయిలో బలంగా ఉందని, ప్రజల నమ్మకంతో గెలిచిన ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురి చేస్తే సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# వింధ్యావ్యాలీలో ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

**శెనార్తి మీడియా, కరీంనగర్**

మెహర్‌నగర్ వింధ్యావ్యాలీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమం విద్యార్థులను ఆకట్టుకుంది. అసెంబ్లీ విధానాలపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూలింగ్, అపోజిషన్ సభ్యులుగా వ్యవహరించారు. లంచగొండితనం, జంక్ ఫుడ్, సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత వంటి ప్రజా సమస్యలపై విద్యార్థులు ప్రశ్నలు అడిగారు. వాటికి విద్యార్థి మంత్రులు ఇచ్చిన సమాధానాలు ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు, వైస్ చైర్మన్ రామవరం పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి.ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# ఘనంగా సీపీఐ శత వసంతోత్సవం



**శెనార్తి మీడియా, బోథ్**

సీపీఐ స్థాపనకు 100 ఏళ్లు పూర్తయిన సం దర్భంగా బోథ్ పట్టణంలోని ఏఐటీయూసీ లభవనంలో శత వసంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి, సీపీఐ పోరాట పథాన్ని స్మరించుకున్నారు. కార్మికులు, కర్షకులు, పేదల హక్కుల కోసం పార్టీ సాగిస్తున్న పోరాటాన్ని కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సర్కారు పాఠశాలలను కాపాడుకోవాలి

- **ధర్మారం సర్పంచ్ పద్మ**
- **ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింట ప్రచారం**

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

ఉన్న ఊరి బడి కన్నతల్లి లాంటిదని, దానిని కాపాడుకోవడం ప్రతి గ్రామస్థుడి బాధ్యత అని ధర్మారం గ్రామ సర్పంచ్ చింతిరెడ్డి పద్మ పేర్కొన్నారు. శంకరపట్నం మండలం ధర్మారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చేరికలు పెంపు కోసం శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలపై మక్కువతో ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేయొద్దని, అమ్మ బడి ద్వారా మౌలిక వసతులు మెరుగుపరిచామని, పిల్లలకు మెరుగైన విద్యాబోధనకు కృషి చేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు గోపు రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎలుకపల్లి సుధీర్, ఉప సర్పంచ్ కనకం నాగేశ్వరి, వార్డు సభ్యుడు రెడ్డి ఐలయ్య, పంచాయతీ సిబ్బంది దేవునూరి మల్లేష్, దేవునూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొరం అక్రమంగా తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

**శెనార్తి మీడియా, శంకరపట్నం :**

ప్రభుత్వ అనుమతి లేకుండా టిప్పర్ల ద్వారా మొరాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురిని కేశవపట్నం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్‌కు చెందిన పోలె సంపత్, శనిగరం ప్రశాంత్, హుజురాబాద్‌కు చెందిన అల్లం రాజేష్‌లను పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి. తెలిపారు.



# గ్రామాల్లో శాంతిభద్రతలకు సహకరించాలి

- **కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి**
- **సర్పంచులు, ఉపసర్పంచులతో సమావేశం**

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

గ్రామాల్లో శాంతి–భద్రతల పరిరక్షణలో పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించా లని నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులకు సూచించామని కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన, నేర నివారణలో గ్రామస్థాయి సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. రోడ్డు భద్రత దృష్ట్యా ప్రమాదకర ప్రదేశాల్లో వీధిలైట్ల ఏర్పాటు, ప్రజల రక్షణ కోసం ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాల స్థాపన ఎంతో అవసరమని వివరించారు. నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాభద్రత కోసం కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.



# సర్పంచులకు లయన్స్ క్లబ్ సన్మానం

**శెనార్తి మీడియా, గన్నేరువరం:** లయన్స్ క్లబ్ గన్నేరువరం ఆధ్వర్యంలో మండల పరిధి గ్రామాల సర్పంచులకు శుక్రవారం సన్మానం చేశారు. సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొలుపుల మోహన్, డిస్టిక్ క్యాబినెట్ మెంబర్స్ గంప వెంకన్న, బూర శ్రీనివాస్, బొడ్డు సునీల్, జీల ఎల్లయ్య, సభ్యులు కొలుపుల మహేందర్, బొడ్డు బాలయ్య పాల్గొన్నారు

## ఘనంగా సీపీఐ శత జయంతి ఉత్సవాలు

**శెనార్తి మీడియా, గన్నేరువరం:** గన్నేరువరం లో భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ వందేళ్ల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ గన్నేరువరం మండల కార్యదర్శి కామ్రేడ్ చొక్కల్లా శ్రీశైలం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చొక్కల్లా శ్రీశైలం మాట్లాడుతూ సీపీఐ వంద సంవత్సరాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిందని తెలిపారు. ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ నిస్వార్థంగా పోరాడిన ఘన చరిత్ర సీపీఐ పార్టీదని పేర్కొన్నారు. సీపీఐ వారసత్వాన్ని ఘనంగా ముందుకు తీసుకుపోతామని, రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతల అంజిరెడ్డి, మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్య మండల కార్యదర్శి ముల్కల పవన్, గన్నేరువరం గ్రామ కార్యదర్శి బోయిని మల్లయ్య, ఖాసీంపేట్ గ్రామ కార్యదర్శి నాగయ్య, మాధపూర్ గ్రామ కార్యదర్శి గాజుల లక్ష్మణ్, గ్రామ సహాయ కార్యదర్శులు బొమ్మకంటి అంజయ్య చారి, ఎండి నయీమ్, న్యాత కొమురయ్య, జాలి గోపయ్య, కళ్లెం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ జెండా ఆవిష్కరణ

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

శంకరపట్నం మండలంలో సీపీఐ ఆఫీస్ వద్ద సీపీఐ స్థాపనకు 100 ఏళ్లు పూర్తైన సందర్భంగా జెండా ఆవిష్క రించారు. సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడు తూ, స్వాతంత్ర ఉద్యమం నుంచి తెలంగాణ ప్రజల హక్కుల వరకు సీపీఐ పోరాటాలు కొనసాగించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయక కార్యదర్శి కన్నం సదానందం, రేగుల కుమా ర్, ఎం.డి. బాదుల్లా, కార్యవర్గ సభ్యులు గోదారి లక్ష్మణ్, బొజ్జ సదా నందం, మోతే రాజయ్య, ఎం.డి. నాగూర్, రవి పాల్గొన్నారు.






## ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మహేశ్

**శెనార్తిమీడియా, కరీంనగర్ :**

గంగాధర మండలం ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా కురిక్యాల ఉపసర్పంచ్ గుండారపు మహేష్ ను శుక్రవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మధురానగర్, గంగాధర, గోపాల్ రావుపల్లి, వెంకటాయపల్లి ఉపసర్పంచులు తూమ్ రాజ్‌కుమార్, గాలిపెల్లి శ్రీనివాస్ , రాచూరి సంజీవ్, ఆసిఫ్, ప్రధాన కార్యదర్శులుగా నాగిరెడ్డిపూర్, బూరుగుపల్లికి చెందిన పంజాల క్రిష్ణ, అన్నల్ దాస్ తిరుపతి, కార్యదర్శులుగా మెట్ట లత, వెంకటేష్, మహేశ్వరి, సభ్యులుగా సుంకే రవి, పెద్ది మమత, సాగర్, మహేందర్ రెడ్డి, అనూష, దాడి హరీష్, లచ్చవ్వ, ఐలయ్యను ఎన్నుకున్నారు.

